

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 35 | మంగళవారం 12, మే 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## పేదోడు కబ్జాదారు....

# పెద్దోడు పారిశ్రామికవేత్త



- పేదలను వెళ్లగొట్టి.. పెద్దోళ్లకు భూములు బదలాయించేందుకు ఏపీఐఐసీ కుట్ర
- పేదల ఇళ్లకు కరెంట్ కట్ చేయాలని 12 ఏళ్ల క్రితమే ఏఈకి లేఖ
- గృహ నిర్మాణాలున్న స్థలం కూడా తమదేనంటూ రెండేళ్ల క్రితం కలెక్టరుకు జెడ్ఎం లేఖ

ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన ఏపీఐఐసీ రికార్డులు లేకుండానే యజమాని అయిపోయింది. పరిశ్రమల పేరుతో దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకున్న ''అన్నమాచార్య'' పరివారం పేపర్లపైనే పారిశ్రామికవేత్తలైపోయారు. తహసీల్దారు దగ్గర డీకేటీ పట్టాలు తీసుకుని ఇల్లు కట్టుకున్న పేదలు మాత్రం కబ్జాదారులైపోయారు. అంటే తలదాచుకోవడానికి డీకేటీ పట్టా తీసుకుని ఇల్లు కట్టుకున్న పేదలు కబ్జాదారులైపోయారు. ఎస్టేట్ నే నొక్కేయడానికి దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నవారు పారిశ్రామికవేత్తలైపోయారు. అన్నమయ్య 108 అడుగుల విగ్రహం సాక్షిగా ఆ చుట్టుపక్కల సాగిన ఈ తతంగం మొత్తం చూస్తే ప్రభుత్వ వ్యవస్థలు ఏ స్థాయిలో పతనమైపోయాయో ఇట్టే అర్థమైపోతుంది.

ఏపీ బ్యూరో (ప్రజాసీమ): కడప జిల్లా రాజంపేట శివార్లలోని మన్నూరు - తాళ్లపాకకు చెందిన ప్రభుత్వ భూముల వ్యవహారం ఇప్పుడు రాష్ట్రస్థాయిలో సంచలనంగా మారుతోంది. వందల కోట్ల విలువైన ఈ భూములను కబ్జా చేసిన ఏపీఐఐసీ అక్కడ భారీ భవనాలు, విద్యాసంస్థలు, హాస్టళ్లు, కమర్షియల్ నిర్మాణాలు కట్టుకోవడానికి వీలుగా ప్రభావశీలురైన వారికి అడ్డదారుల్లో రిజిస్ట్రేషన్ చేసిచ్చిన ఏపీఐఐసీ జోనల్ అధికారులు డీకేటీ పట్టాలతో కట్టుకున్న 37 ఇళ్లను కబ్జాలుగా చిత్రీకరించారు. ఆ మేరకు 2014లో విద్యుత్ శాఖ ఏఈకి రాసిన అధికారిక లేఖ ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఏపీఐఐసీ రాజంపేట కార్యాలయం నుంచి విడుదలైన ఈ లేఖలో ఆ స్థలంలో నివాసం ఉంటున్న ఆర్.లక్షుమ్మ, ఆర్.సుబ్బమ్మ, జి.శాంతమ్మ, కె.లలితమ్మ, బి.రాయరాజు, పోకూరు బాలసుబ్బయ్య, ఆర్.వెంకటరాజు, రేనాటి వెంకటమ్మ, మిన్నాక యెల్లమ్మ, షేక్ మహబూబ్ సాహెబ్, నాగళ్ల నారాయణ, నాగళ్ల రామయ్య, కె.ఈశ్వరయ్య, షేక్ మహమ్మద్, బి.హరికృష్ణంరాజు, ఎం.పద్మావతి, ఎం.రంగనాథ్, ఎన్.రామయ్యనాయుడు, శ్రీనివాసులు నాయుడు, షేక్ రసూల్ సాహెబ్, జే. వెంకటరాయుడు, షేక్ ఇమామ్ సాహెబ్, టి.వెంకటయ్య, ఎం.పుల్లయ్య, కె. శ్రీధర్, బి. మధు, శ్రీను, ఎన్. పుల్లయ్య, బి.జోగయ్య నాయుడు, ఎస్.గురుశంకర్, కె.పుల్లమ్మ, జే.శంకర్, బాలు, కె.రమణ తదితర కుటుంబాలను ఆక్రమణదారులుగా పేర్కొన్నారు. వారు "తప్పుడు డీకేటీ పట్టాలు" చూపించి ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఆరోపించారు. కొందరు పక్కా ఇళ్లు నిర్మించారని, మరికొందరు నిర్మాణాలు ప్రారంభించారని కూడా నమోదు చేశారు.

**కరెంటు కట్ చేయించే దాకా వెళ్లిన చర్యలు**

ఈ వ్యవహారంలో అత్యంత కలవరపెట్టే అంశం ఏమిటంటే... ఏపీఐఐసీ అధికారులు కేవలం "ఆక్రమణ" ముద్ర వేయడానికే పరిమితం కాలేదు. ఆ కుటుంబాలకు ఇచ్చిన విద్యుత్ కనెక్షన్లు కట్ చేయాలని ఆ లేఖలో కోరారు. అంటే కబ్జా వ్యహారం పేద కుటుంబాల ఇళ్లకు కరెంటు కట్ చేయించే దాకా వెళ్లింది. ముందుగా పేదలపై ఆకైరమణదారులుగా ముద్ర వేసి కరెంటు, ప్రాథమిక సదుపాయాలు నిలిపివేయించి చివరకు వారిని పూర్తిగా ఖాళీ చేయించే ప్రణాళిక అమలు చేయబడిందా? అన్న అనుమానాలు ఇప్పుడు బలపడుతున్నాయి.


**ఇదంతా "అన్నమాచార్య" కోసమేనా?**

ఈ మొత్తం వ్యవహారం ఇప్పుడు "అన్నమాచార్య" విద్యాసంస్థల యజమాన్యం చుట్టూ తిరుగుతోంది. ప్రభుత్వ భూములపై ఇప్పటికే భారీ విద్యాసంస్థలు, హాస్టళ్లు, ఇతర నిర్మాణాలు వెలిసిన నేపథ్యంలో... ముందుగా డీకేటీ పట్టాల కుటుంబాలను "ఆక్రమణదారులు"గా ప్రకటించి ఖాళీ చేయించి... తర్వాత ఆ భూములను పూర్తిగా వారి అవసరాలకు

2లో

# చరిత్ర పుటల్లో చెరగని మచ్చ

- శేషాచలం నుంచి దుబాయ్ వరకు
- స్మగ్లింగ్ నెట్‌వర్క్ మళ్లీ తెరపైకి
- సంచలన అంతర్జాతీయ డాక్యుమెంటరీ
- "ది ఫారెస్ట్ డెస్ట్రాయర్"లో భయానక ఆరోపణలు
- అటవీ వ్యవస్థ మాఫియాల ఎదుట బలహీనమైందా?




ఏపీ బ్యూరో (ప్రజాసీమ): అడవి అంటే కేవలం చెట్లు కాదు... జీవ వైవిధ్యం, వర్షాలు, నదులు, గిరిజనుల జీవితం, భూమి భవిష్యత్తు. కానీ కోట్ల రూపాయల ఎర్రచందనం వ్యాపారం ఆ అడవిని ముక్కలుగా నరికి అంతర్జాతీయ మార్కెట్‌కు తరలిస్తోందన్న ఆరోపణలు మరోసారి ప్రపంచ దృష్టిని ఆంధ్రప్రదేశ్‌పైకి మళ్లించాయి. "ప్లానెట్ కిల్లర్స్ : డి ఫారెస్ట్ డెస్ట్రాయర్" పేరుతో 2023-24లో రూపొందిన అంతర్జాతీయ ఇన్వెస్టిగేషన్ డాక్యుమెంటరీ ఇప్పుడు మళ్లీ చర్చనీయాంశమైంది. శేషాచలం అడవుల్లో సాగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణా, దాని వెనుక ఉన్న అంతర్జాతీయ నెట్‌వర్క్, డబ్బు - రాజకీయం - అండర్‌వరల్డ్ సంబంధాలపై ఇది తీవ్ర చర్చను లేవనెత్తడంతో శేషాచలం అడవుల చరిత్రలో చెరగని మచ్చ ఏర్పడింది. ఈ డాక్యుమెంటరీ సాధారణ ప్రకృతి కథనం కాదు. "అడవిని చంపేవాళ్లంటే కేవలం గొడ్డళ్లతో చెట్లు కొట్టేవాళ్లే కాదు, వారిని కాపాడే వ్యవస్థలు కూడా" అనే తీవ్రమైన సందేశాన్ని ఇది ప్రపంచానికి వినిపించే ప్రయత్నం చేసింది. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం నరికివేత ఎలా జరుగుతోంది? ఆ కలప ఎవరి చేతుల్లో కోట్లుగా మారుతోంది? భారతదేశం నుంచి దుబాయ్, సింగపూర్ వరకు విస్తరించిన నెట్‌వర్క్ ఎలా పనిచేస్తోంది? అనే అంశాలను ఇందులో ప్రస్తావించారు. డాక్యుమెంటరీలో ప్రధానంగా "షాహుల్ హమీద్" అనే వ్యక్తి పేరు ప్రస్తావనకు వచ్చింది. అతన్ని "జూనియర్ వీరప్పన్"గా అభివర్ణిస్తూ, ఎర్రచందనం స్మగ్లింగ్ ద్వారా అంతర్జాతీయ స్థాయి సామ్రాజ్యం నిర్మించాడని, ప్రస్తుతం విదేశాల్లో ఉంటున్నాడని, అతనిపై ఇంటర్ పోల్ రెడ్ నోటీస్ కూడా ఉన్నట్టు పేర్కొన్నారు.

**బ్లాక్ మార్కెట్టుకు అంతర్జాతీయ నెట్వర్క్**

డాక్యుమెంటరీలో అత్యంత కలవరపరిచే అంశం అడవుల నాశనం. శేషాచలం ప్రాంతంలో ఎర్రచందనం చెట్ల భారీ నరికివేత వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, ఇప్పటికే అరుదైన జీవ వైవిధ్యం ప్రమాదంలో పడిందని ప్రస్తావించారు. అడవులు తగ్గిపోతే వర్షపాతం, భూగర్భ జలాలు, ఉష్ణోగ్రతలపై తీవ్రమైన ప్రభావం ఉంటుందని పర్యావరణవేత్తలు ఎన్నో ఏళ్లుగా హెచ్చరిస్తున్నారు. అయినా కోట్ల రూపాయల బ్లాక్ మార్కెట్టుకు అడవులు బలైపోతున్నాయన్న భావన డాక్యుమెంటరీ అంతటా కనిపిస్తోంది. ఇందులో మరో కీలక అంశం ఏంటంటే "స్మగ్లింగ్ అనేది కేవలం అడవిలో జరిగే నేరం కాదు... అది అంతర్జాతీయ ఫైనాన్షియల్ నెట్‌వర్క్." ఎర్రచందనం అక్రమ రవాణా కోసం షెల్ కంపెనీలు, నకిలీ ఎగుమతి మార్గాలు, అవినీతి సంబంధాలు, హింసాత్మక గ్యాంగులు పని చేస్తున్నాయని డాక్యుమెంటరీ పేర్కొంది. అంటే ఇది చిన్నచిన్న దొంగల పని కాదని... కోట్ల రూపాయల అంతర్జాతీయ మాఫియా వ్యవస్థగా మారిపోయిందన్న సందేశం ఇచ్చింది. ఇంత భారీ స్థాయిలో అడవుల నరికివేత, స్మగ్లింగ్ జరుగుతున్నప్పుడు... ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు పూర్తిగా అడ్డుకోలేకపోతోంది? అడవుల్లో ప్రతిరోజూ కూంబింగ్‌లు, స్పెషల్ టాస్క్ ఫోర్సులు, చెక్‌పోస్టులు ఉన్నా ఎర్రచందనం మాఫియా ఎలా కొనసాగుతోంది? అనే ప్రశ్నలకు మరోసారి ఊపిరి ఊదింది.

**సమస్య కొత్తది కాదు తీవ్రతే..!**

శేషాచలం ఎర్రచందనం సమస్య కొత్తది కాదు. గతంలో కాల్పులు, అరెస్టులు, అంతర్రాష్ట్ర గ్యాంగులు, తమిళనాడు కూలీలు, పెద్దఎత్తున సీజ్‌లు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. కానీ "ప్లానెట్ కిల్లర్స్" డాక్యుమెంటరీ ఈ సమస్యను కేవలం లా అండ్ ఆర్డర్ సమస్యగా కాకుండా... "భూమి భవిష్యత్తును తినేస్తున్న పర్యావరణ నేరం"గా చిత్రీకరించింది. ఇప్పటికే సోషల్ మీడియాలో ఈ డాక్యుమెంటరీపై చర్చ మొదలైంది.

"అడవిని కాపాడలేకపోతే అభివృద్ధి మాటల ప్రయోజనం ఏమిటి?" అని పర్యావరణ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, ఇలాంటి డాక్యుమెంటరీల్లో వచ్చిన ఆరోపణలను అధికారిక దర్యాప్తు కోణంలో కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒకప్పుడు శేషాచలం అడవులు ఆంధ్రప్రదేశ్ గర్వకారణం. ఇప్పుడు అదే అడవులు అంతర్జాతీయ డాక్యుమెంటరీల్లో "ఫారెస్ట్ డెస్ట్రాయర్" కథగా మారడం... రాష్ట్ర పర్యావరణ భద్రతపై తీవ్రమైన హెచ్చరికగా మారింది.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# టివికె అధికారంలోకి రావడం హర్షణీయం

## - డా.తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: తమిళనాడులో కాంగ్రెస్ మద్దతుతో టివికె ప్రభుత్వం ఏర్పాటు కావడం హర్షణీయం అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీతో పాటు సిపిఐ, సిపిఎం, విసికే, ఐయూఎంఎల్ పార్టీలు తమిళనాడులో టివికె పార్టీకి మద్దతు ఇచ్చారన్నారు. బిజెపి ఎత్తులను కాంగ్రెస్ చిత్తు చేసిందన్నారు. దక్షిణాదిలో ఇప్పటికే కేరళ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయని, ఇప్పుడు తమిళనాడులో కూడా కాంగ్రెస్ మద్దతుతో టివికె ప్రభుత్వం ఏర్పాటు కావడం హర్షణీయమన్నారు. ఈ సరళి ఇలాగే కొనసాగితే 2029 లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో బిజెపిని దించి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# తాగునీటి సమస్యని పరిష్కారం చేయండి

## - డిఆర్ఓ మల్లికార్జునుడు కీ వినతిపత్రం



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: మండలంలోని బక్కన్నగారిపల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యని పరిష్కారం చేయాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్ఓ మల్లికార్జునుడికు వినతిపత్రం సమర్పించారు. గత మూడు నెలలుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కిలోమీటర్ల మేర నడిచి వెళ్లి తాగునీరు తెచ్చుకోనే పరిస్థితి నెలకొని ఉందన్నారు. వీటిపై అధికారులు స్పందించి మారుమూల గిరిజన ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# అసమర్థ ప్రభుత్వం..చంద్రబాబు ప్రభుత్వం

## - డా.తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: కేంద్ర ప్రాయోజిత పథకాల కింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను కూడా చంద్రబాబు ప్రభుత్వం వినియోగించ లేకపోవడం దురదృష్టకరమని, అసమర్థ ప్రభుత్వమని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. 2024-25 ఆర్థిక ఏడాదికి కేంద్ర ప్రాయోజిత పథాకల కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.14,109 కోట్లు విడుదల చేయగా, రూ.7849 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. అలాగే 2025-26 కీ రూ.11324 కోట్లు విడుదలైతే.. దీంట్లో రూ.3851 కోట్లు చేశారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అసమర్థతకు, చేతగానితనానికీ నిదర్శనమన్నారు.దీంతో రాష్ట్రం నష్టపోతుందని తులసిరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. అలాగే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి రోజు రోజుకు క్షిణిస్తోందని, ఓ వైపు తాగుబోతును ప్రోత్సాహిస్తూ మరోవైపు శాంతి భద్రతలను ఉక్కుపాదంతో అనచి వేస్తామని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రసాద్ గౌడ్, విజయ్ భాస్కర్, అమర్, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇరుగులమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



సిద్ధవటం( ప్రజా సీమ) :ఇరుగులమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు వైభవంగా జరిగాయి సిద్ధవటం మండలంలో మూలపల్లి క్రాస్ వద్ద వెలసిన శ్రీ ఇరుగులమ్మ అమ్మవారికి ఆదివారం, కుంకుమార్చన, అభిషేకాలు వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పూజారి రమణయ్య మాట్లాడుతూ సిద్ధవటం బ్రాహ్మణ వీధి నివాసులు సీనియర్ పాత్రికేయులు బొమ్ము చిన్న వెంకటసుబ్బయ్య సుగుణ దంపతులు మరియు కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో మూలపల్లి, సిద్ధవటం, రాజంపేట కడప పలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పేదోడు కబ్జాదారు.. పెద్దోడు పారిశ్రామికవేత్త


అనుకూలంగా మార్చే వ్యూహమే అమలయ్యిందా? అన్న అనుమానం స్థానికుల్లో బలంగా వ్యక్తమవుతోంది. దీనికి కూడా ఒక రీజన్ ఉంది. తాళ్లపాక రోడ్డులో శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ పక్కన 47 సర్వే నెంబర్లో రెండు ఎకరాలకు పైగా ఉన్న భూమి ఇతరుల ఆధీనంలో ఉంటే(రిజిస్ట్రేషన్లతో సహా) ఏపీఐఐసీ అన్నమాచార్య విద్యాసంస్థల యాజమానికి దొంగ రిజిస్ట్రేషన్ చేసిచ్చింది. ఆ భూమివాళ్లు అభ్యంతరం చెబితే పోలీసు బలగాలతో వారిని ఈడ్చిపడేసి మరీ దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్నవాళ్లకు భూమి కట్టబెట్టింది.

**అమలు ఆగిందా, సాగుతుందా?**

గృహ నిర్మాణాలకు కరెంట్ కనెక్షన్లు కట్ చెయ్యమని లేఖ రాసిన ఏపీఐఐసీ ఇన్నేళ్లుగా ఎందుకనో మిన్నకుండిపోయింది. అలాగే వదిలేస్తుందా, మళ్లీ ఏదోక రోజు 47 సర్వే నెంబర్లోని పొలాన్ని ఖాళీ చేయించినట్టు ఖాళీ చేయించడానికి పూనుకుంటుందా అనేది ప్రశ్నార్థకంగానే ఉంది. ఎందుకంటే రెండేళ్ల క్రితం కూడా ఆ భూమి అంతా తమదని, 22ఏ లోంచి తీసేయాలని జోనల్ మేనేజర్ కలెక్టరుకు లేఖ రాశారు. ఈ ఇళ్లను వదిలేసేలా ఉంటే వాటివరకు వదిలేసి మిగతా భూమిని మాత్రమే 22ఏ లోంచి తీసేయమని అడిగి ఉండేవారు కదా అనే అనుమానం వస్తోంది.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై ఏబీవీపీ ఆగ్రహం

## - ఎంఈఓకు వినతి పత్రం అందజేత



పీలేరు (ప్రజా సీమ) : పీలేరు పట్టణంలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అకడమిక్ ఇయర్ ప్రారంభానికి ముందే తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవారం ఏబీవీపీ నాయకులు మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ)ను కలిసి వినతి పత్రం సమర్పించారు. నగర కార్యదర్శి మనోజ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి మనోజ్ మాట్లాడుతూ, పది రోజుల క్రితమే పట్టణంలోని పాఠశాలలను సందర్శించి, సెలవుల్లో తరగతులు నిర్వహించవద్దని హెచ్చరించినట్లు తెలిపారు. అప్పట్లో అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కొన్ని పాఠశాలలను మూసివేసినప్పటికీ, తిరిగి యాజమాన్యాలు నిబంధనలను లెక్కచేయకుండా తరగతులు ప్రారంభించాయని ఆరోపించారు. అధికారుల ఆదేశాలను సైతం నిర్లక్ష్యం చేస్తూ విద్యాసంస్థలు వ్యవహరించడం దురదృష్టకరమని అన్నారు. చిన్నారుల ఆరోగ్యంతో ఆడుకుంటున్న విద్యాసంస్థలు

ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో చిన్నారులను బలవంతంగా పాఠశాలలకు రప్పించడం వల్ల వారి ఆరోగ్యం దెబ్బతింటోందని ఏబీవీపీ ఆవేదన వ్యక్తం చేసింది. సిలబస్ పూర్తి చేయాలనే పేరుతో విద్యార్థులపై ఒత్తిడి పెంచడం వలన మానసిక ఆందోళనతో పాటు మైగ్రేన్ వంటి సమస్యలు కూడా చిన్న వయసులోనే వస్తున్నాయని పేర్కొన్నారు. విద్య అనేది వ్యాపారం కాదని, విద్యార్థుల ఆరోగ్యం మరియు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ మొండిగా పాఠశాలలు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. అలాగే విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని కోరింది. అధికారులు తక్షణమే స్పందించి అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. ఈ విషయంపై విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోతే పీలేరు వ్యాప్తంగా పెద్ద ఎత్తున శాంతియుత ఆందోళనలు చేపడతామని ఏబీవీపీ నాయకులు హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఏబీవీపీ ఎప్పటికప్పుడు పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి మనోజ్, నగర వైస్ ప్రెసిడెంట్లు ఆదిశేషు, టి.రెడ్డి మోహన్, జాయింట్ సెక్రటరీ భరత్, నాయకులు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

## - బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న సూచిక రాయిని ఢీకొన్న ఘటన

## - కలకడ మండలంలో విషాదం



కలకడ(ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా కలకడ మండలంలో సోమవారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మండలంలోని మల్లవరం వండ్లపల్లికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. సమాచారం మేరకు, చంద్రశేఖర్ రెడ్డి తన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ (ఏపీ03జూ2120)పై కదరాయ చెరువు నుంచి బంతలవారిపల్లి వైపు వెళుతు ప్రమాదానికి గురయ్యాడు. ప్రయాణిస్తున్న సమయంలో బైక్ అకస్మాత్తుగా అదుపుతప్పి రోడ్డుపక్కనున్న సూచికరాయిని బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు గమనించి సహాయం చేయడానికి చేరుకునేలోపే చంద్రశేఖర్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. ఘటన సమాచారం అందుకున్న వెంటనే కలకడ ఎస్సై రామాంజులు సిబ్బందితో కలిసి ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడు ఆకస్మికంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికులు రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని సూచిస్తున్నారు.

# సందడిగా చిన్నారి కాకర్ల శాన్విక జన్మదిన వేడుకలు

## - శుభాకాంక్షలు తెలిపిన కుటుంబ సభ్యులు,స్నేహితులు



మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలోని సనాతన స్కూల్ ప్రైవేట్ లిమిటెడ్ కొలాబ్రేషన్ హెడ్ కాకర్ల ప్రదీప్ కుమార్,డాక్టర్ ఎన్.చందన ప్రియల కుమార్తె కాకర్ల శాన్విక జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి కుటుంబ సభ్యులు,స్నేహితులు చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాకర్ల ప్రదీప్ కుమార్,డాక్టర్ ఎన్.చందన ప్రియలు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను సెల్ ఫోన్లు,సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంచి,సనాతన ధర్మం వైపు నడిపించాలన్నారు. చిన్నతనం నుండే క్రమశిక్షణ,సామాజిక స్పృహను పెంపొందించాలన్నారు. చిన్నారులు చెడువ్యసనాలకు దూరంగా ఉండి,సన్మార్గంలో నడిచి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సనాతన స్కూల్ ప్రైవేట్ లిమిటెడ్ కొలాబ్రేషన్ ఏర్పాటు చేసి విద్యార్థులల్లో సనాతన భావాలను పెంపొందించడమే మా లక్ష్యమని స్పష్టం చేశారు.

# సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతుంది

## - ప్రిన్సిపాల్ నాగేంద్ర




వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: ప్రపంచంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో సాంకేతిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ట్రిపుల్ ఐటీ కంప్యూటర్ విభాగం అధిపతి డా.రత్నకుమారి మాట్లాడుతూ శాస్త్రీయ ప్రయోగాలు మానవాళి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయని, వీటి ఫలితాలను అనుభవించేలా చూడాల్సిన బాధ్యత ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, అధ్యాపకులు సైఫుద్దిన్, ఓబుల్ రెడ్డి, కిరణ్మయి, సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, రాజారెడ్డి, గంగాధర్, నాగలక్ష్మిదేవి, మల్లేశ్వరమ్మ, మాధవరావు, రేష్మా తదితరులు పాల్గొన్నారు.

నేటిపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# ఫోకస్ బూతులలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించిన మోహన్ రెడ్డి,దశరథ రామానాయుడు





సిద్ధవటం (ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మరియు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆదేశాల ప్రకారం టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫోకస్ బూతులను పాజిటివ్ బూతులుగా మార్చే కార్యక్రమాల్ని తమ మీద నమ్మకంతో పార్టీ నిర్దేశించిన రాయచోటి నియోజకవర్గం లోని ఫోకస్ బూతులలో ప్రస్తుతం మనకున్న పార్టీ బూతులలో జెండా దిమ్మె ఏర్పాటు కార్యక్రమం, ఐడియాలజీ డిస్కషన్ కార్యక్రమం, వేరే పార్టీ వారిని టిడిపిలోకి చేర్చుకోవడం వంటి కార్యక్రమాలను రాయచోటి నియోజకవర్గం ఏసీ హరిప్రసాద్ మరియు బూతులోని టిడిపి నాయకులు సహకారంతో పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి మరియు సిద్ధవటం సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు గార్లు మాట్లాడుతూ తమకు పార్టీ నిర్దేశించిన టాస్కులను ఇక్కడ ఉన్న లోకల్ లీడర్లతో కలిసి పూర్తి చేశామని దీని ద్వారా ఆ బూతులో తద్వారా నియోజకవర్గంలో మెజారిటీ సాధిస్తుందని భావిస్తున్నామని తెలియజేశారు. ఇందుకు సహకరించిన రాయచోటి నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వారితోపాటు సిద్ధవటం మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర, బాకరా పేట మాజీ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, రాయచోటి సీనియర్ లీడర్ వెంకట రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

# రిటైర్డ్ పంచాయతీ అధికారి తల్లి మృతి.. నివాళులు అర్పించిన వైస్ ఎంపీపీ ధ్వజా రెడ్డి



రైల్వే కోడూరు (ప్రజా సీమ): పట్టణంలోని న్యూ కృష్ణానగర్‌లో నివసిస్తున్న రిటైర్డ్ పంచాయతీ అధికారి మస్తాన్ తల్లి బాబులమ్మ ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్బంగా మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట శివసాయి, యాదవ సంఘం అధ్యక్షుడు కౌరెడ్డి సిద్ధయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ ఆనంద్ యాదవ్, సర్పంచులు దార్ల చంద్రశేఖర్, నాయిని హరికృష్ణ, ఎంపీటీసీలు రౌఫ్, నూక మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు మల్లు కృష్ణారెడ్డి, రమణ రెడ్డి, బత్తల సుబ్రమణ్యం, శివాజీ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కిషోరి వికాసం లక్ష్యం నెరవేర్చాలి

## - సిడిపిఓ వి.సునీత



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: బాల్య వివాహాలు, లైంగిక దాడులు, వేధింపులపై గ్రామ, మండల స్థాయిలో బాలికలకు అవగాహన కల్పించేందుకు కిషోరి వికాసం లక్ష్యం నెరవేర్చాలని వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. సోమవారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక క్రిస్టియన్ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో కిషోరి వికాసంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత, పౌష్టికాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, బాల్య వివాహాలు అరికట్టడం, లైంగిక దాడులు, వేధింపులు తదితర అంశాలపై జూన్ 10వ తేదీ వరకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ డా.స్వర్ణలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ వర్శిటీలో ఘనంగా జాతీయ సాంకేతిక దినోత్సవం

## - హాజరైన ఖైద్రే సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సిఈఓ ఎం.గంగాధర్ రెడ్డి






కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం వారు మిట్స్ ఐఐసి వారి ఆధ్వర్యంలో జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిట్స్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి మరియు బెంగళూరుకు చెందిన ఖైద్రే సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఈఓ ఎమ్.గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక విజ్ఞానం దేశాభివృద్ధికి కీలకమని,యువత సృజనాత్మక ఆలోచనలు మరియు నూతన ఆవిష్కరణల ద్వారా సమాజానికి సేవ చేయాలని తెలిపారు. కృత్రిమ మేధస్సు, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి,ఆటోమేషన్,ఆరోగ్య రంగాలలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న విధానాన్ని వివరించారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ ఆధునిక సాంకేతిక ధోరణులకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం,స్టార్టప్‌లు మరియు పరిశోధనల వైపు ముందడుగు వేయడం చాలా ముఖ్యమని తెలిపారు. యువత కొత్త టెక్నాలజీలపై అవగాహన పెంపొందించుకొని,ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే ప్రపంచస్థాయి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎమ్. శ్రీదేవి,కోఆర్డినేటర్స్ బి.ప్రశాంత్,వి.గీత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదం

## - సిద్ధవటం ఎస్సై హారిక



సిద్ధవటం (ప్రజా సీమ) : హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎస్ఐ హారిక తెలిపారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద సోమవారం సాయంత్రం మండల ఎస్సై హారిక విస్తృత వాహనాలు తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ప్రమాదవశాత్తు ఏదైనా జరిగినప్పుడు హెల్మెట్ మీ ప్రాణాలను కాపాడుతుందని వాహనదారులకు తెలిపారు ద్విచక్ర వాహనదారునికి లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని అవగాహన లేకుండా వాహనాలను నిడపవద్దని హైవే రోడ్డుపై ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ హారిక తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు

# 9వ వార్డులో రెపరెపలాడిన తెలుగుదేశం పార్టీ జెండా

## - ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

## - అపూర్వ స్వాగతం పలికిన రాటకొండ భారతి





మదనపల్లె (ప్రజా సీమ) : పట్టణంలో 9వ వార్డ్ పరిధిలోని సుభాష్ రోడ్డు నందు రాటకొండ భారతి,రాటకొండ శేఖర్ బాబుల ఆధ్వర్యంలో సోమవారం తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకి రాటకొండ భారతి శాలువా,పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో నాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీకి జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొస్తున్నారని కొనియాడారు. ఏపీ అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీది ప్రత్యేక ముద్ర అన్నారు. 9వ వార్డులో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి రాటకొండ భారతి,రాటకొండ శేఖర్ బాబు విశేష కృషి చేస్తున్నారని ప్రశంసించారు. త్వరలో జరుగబోవు మున్సిపల్ ఎన్నికల్లో కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రాటకొండ భారతి మాట్లాడుతూ ప్రజల అభిమాన నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంలో మదనపల్లె నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఆయన నేతృత్వంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ,నవీన్ చౌదరి,రాటకొండ మధుబాబు,మండిపల్లి మధుసూదన్ రెడ్డి,కత్తి లక్ష్మన్న,తాళ్ల హిమగిరి,సోమశేఖర్ నాయుడు,శ్రీరామ సహదేవ నాయుడు,బోనాసి జాన్ బాబు,కాశీ శ్రీరామ్ వాల్మీకి,బాలమాలి శేఖర్,ప్రభాకర్,పులి మహాలక్ష్మి,నాగమణి పెద్దసంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజాశ్రేయస్సుకై పరితపించే నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా

## - టిడిపి యువ నాయకులు శ్రీహరి నాయుడు,ప్రవీణ్ రాయల్



మదనపల్లె (ప్రజా సీమ): ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేసే నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అని ఎన్.ఆర్.ఐ టీడీపీ పాలఏకరి కువైట్ అధ్యక్షులు కొండామర్రి శ్రీహరి నాయుడు,మదనపల్లి యువ నాయకులు ప్రవీణ్ రాయల్ ప్రశంసించారు. సోమవారం ఎమ్మెల్యేని వీరు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధి,ప్రజా సమస్యలు,యువతకు ఉపాధి అవకాశాలు మరియు ప్రవాస తెలుగు వారి సహకారంపై స్నేహపూర్వకంగా చర్చించారు. ఎమ్మెల్యే సారథ్యంలో నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తోందని కొనియాడారు. యువనాయకుల సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే షాజహాన్ బాషా అభినందించి భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. తమ పనితీరును ప్రశంసించిన ఎమ్మెల్యేకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామస్తులపై దాడి చెయ్యడానికి సిగ్గుండాలి

**- టిడిపి నాయకుల పై దాడులు చేస్తే సహించేది లేదు.,**

**- దాడులు చేయడం వైకాపా పిరికి పంద చర్య**

**- గాయపడ్డ టీడీపీ కార్యకర్తలను పరామర్శించిన చమర్తి జగన్ మోహన్ రాజు**







ఒంటిమిట్ట(ప్రజా సీమ) దౌర్జన్యాలకు కబ్జాలకు అలవాటు పడి, అధికారం కోల్పోయాక కూడా అదే దారిలో నడుస్తున్న వైసీపీ నాయకులు , కార్యకర్తలు తమ కబ్జాలను అడ్డుకున్న గ్రామస్తులపై , టిడిపి నాయకులపై దాడులు చేయడానికి సిగ్గుండాలి అని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఒకపక్క కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని యువత సంక్షేమం కోసం అనేక పెట్టుబడులు తెచ్చి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుంటే,వైకాపా పార్టీ మాత్రం యువతను దౌర్జన్యాలకు, దాడుల వైపు ప్రోత్సహిస్తుందని విమర్శించారు. సోమవారం నాడు కడప రిమ్స్ నందు ఒంటిమిట్ట మండలం సాలాబాదు లో ఇటీవల వైకాపా యువత దాడిలో గాయపడిన తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులను చమర్తి జగన్ మోహన్ రాజు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ చింత చచ్చినా పులుపు చావలేదని, ప్రజలు చీకొట్టిన వైకాపా పార్టీకి బుద్ధి రాలేదని,ప్రభుత్వాలు మారిన ఆ లక్షణాలు ఇంకా పోలేదనీ, అధికారంలో ఉన్నప్పుడు ఇష్టారాజ్యంగా కబ్జాలు, దోపిడీలు చేసిన నాయకులు నేడు అదే దారిలో దేవుని భూమిని కూడా కాజేసేందుకు సిద్ధమయ్యారని,వైకాపా నాయకులకు ప్రజలన్న,దేవుడన్నా కొంచెం కూడా భయం లేదని,ప్రజలు బుద్ధి చెప్పారు అని ఇక దేవుని తో పెట్టుకుంటే ఏమి అయిపోతారో అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంటిమిట్ట మండలానికి చెందిన సాలాబాదు గ్రామం నందు దేవాలయానికి చెందిన భూమిలో పశు పశువులకు సంబంధించి గోశాల షెడ్డు భూమిని వైకాపా నాయకులు ఆక్రమణకు గురి చేస్తుంటే గ్రామస్తులు అడ్డుకోవడంతో దాడులకు తెగబడ్డారని, గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తుంటే, వైసీపీ నాయకులు ప్రజలను భయభ్రాంతులు చేస్తూ కబ్జాలకు దౌర్జన్యాలకు దిగుతూ అడ్డు వచ్చిన వారిపై దాడులకు తెగబడుతున్నారని, దాడులకు దిగబడే వారిపై తీవ్ర చర్యలు తప్పవని వైకాపా నాయకులకు హెచ్చరించారు.గ్రామాల్లో ఇబ్బందికర వాతావరణం సృష్టిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని, భూములను కాపాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఎస్వీ రమణ, బొబ్బిలి రాయుడు,మామిళ్ళ శ్రీహరి, తదితర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ లో దుకాణదారులు నిలువు దోపిడి

**- ఎమ్మార్పీకి మించి ధరలు వసూలు**

**- ప్రశ్నిస్తే దురుసు ప్రవర్తన**






పీలేరు(ప్రజా సీమ) : పీలేరు ఆర్టీసీ బస్టాండ్‌లో కొంతమంది తినుబండారాల విక్రయదారులు ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా డిపోలోని షాప్ నెంబర్-8 "చింటూ స్నాక్స్ కార్నర్"లో రూ.10 విలువ గల డైరీ మిల్క్ చాక్లెట్‌ను రూ.15కు విక్రయిస్తున్నట్లు ప్రయాణికులు తెలిపారు. ఈ విషయంపై ప్రయాణికులు ప్రశ్నించగా, "కొనకపోతే పో... నిన్నెవరు కొనమన్నారు" అంటూ దుకాణ సిబ్బంది దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రయాణికుల బలహీనతను ఆసరాగా చేసుకుని ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు వస్తువులు అమ్మడం సరైంది కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పీలేరు ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ప్రయాణికులు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. బస్టాండ్ పరిధిలో ఎమ్మార్పీ ధరలు తప్పనిసరిగా అమలు చేయాలని, అధిక ధరలు వసూలు చేసే దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వైకాపా ది అరాచకం,,టిడిపి ది అభివృద్ధి

**- గ్రామాల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం**

**- కలసిగట్టుగా,సమన్వయంతో అభివృద్ధి చేస్తాం**

**- తాళ్లపాక,చవనవారిపల్లె తెలుగుదేశం పార్టీ గ్రామసభలకు హాజరైన చమర్తి జగన్ మోహన్ రాజు**







రాజంపేట(ప్రజా సీమ) : గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. సోమవారం నాడు రాజంపేట మండలం,తాళ్లపాక మరియు చవనవారిపల్లె గ్రామాల నందు నిర్వహించిన " తెలుగుదేశం పార్టీ - గ్రామసభ "ల కార్యక్రమానికి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ సర్పంచుల కాలం ముగిసిన కారణంగా ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలనలో,గ్రామాల్లోని టిడిపి నాయకుల సమన్వయంతో కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలని జగన్ మోహన్ రాజు సూచించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ధోబి ఘాట్ సంబంధించి భవిష్యత్తులో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా,కట్టుదిడ్డంగా,పకడ్బందీగా నిర్మాణం చేపట్టేందుకు కొంత ఆలస్యం జరుగుతుందని,అతి త్వరలోనే నిర్మాణం పూర్తవుతుందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ ఏ గ్రామంలో పర్యటించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపట్టిన రోడ్లు,మంచినీటి ట్యాంకులు తదితర అభివృద్ధి కార్యక్రమాలు కనిపిస్తున్నాయే,తప్ప గత వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా కానరాలేదని చమర్తి విమర్శించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఆయా గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు తెలియజేసి సామరస్యంగా పరిష్కరించుకోవాలని చమర్తి జగన్ మోహన్ రాజు సూచించారు. తద్వారా గ్రామాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, అదేవిధంగా గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకే " తెలుగుదేశం పార్టీ - గ్రామసభ " ల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చమర్తి తెలియజేశారు. అంతకుముందు చవనవారిపల్లె పార్టీ గ్రామసభ నందు భూమి ఆన్లైన్ సమస్యలు/ పెన్షన్స్/ తదితర అంశాలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బనరసయ్య నాయుడు,సింగల్ విండో చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,పోలి నీటి సంఘం చైర్మన్ నాగినేని నాగేశ్వరరావు నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు,మహిళా పార్లమెంట్ అధ్యక్షురాలు అనసూయదేవి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లికార్జున నాయుడు శిటెక్సమో మల్లిరి గొట్టిముక్కల పెంచలరావు,మాజీ సర్పంచ్ కోటయ్య నాయుడు,మండల క్లస్టర్ ఇంచార్జిలు కామినేని సతీష్ నాయుడు,దగ్గుబాటి వెంకటేశ్వర నాయుడు,వరదయ్య గారి పల్లె మాజీ సర్పంచ్ హరి,సొసైటీ డైరెక్టర్ పరశురాం నాయుడు,బీ.సీ నాయకులు రాజా, స్థానిక నాయకులు వెంకటసుబ్బయ్య, బూత్ కన్వీనర్లు గ్రామ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి

**-జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్.కుమార్**





చిట్వేలి (ప్రజా సీమ) : బడి వయసు పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో చేర్పించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్.కుమార్ తెలియజేశారు. 36 మండలాలు 36 రోజులు బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా నేడు 15వ రోజు చిట్వేలి మండలంలో తిరుపతి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బడి పిలుస్తోంది కార్యక్రమం ఘనంగా ప్రారంభించడం జరిగింది. మొదట "బడి పిలుస్తోంది" కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్ కుమార్ ,మండల విద్యాశాఖ అధికారులు,కమిటీ చైర్మన్ శివశంకర్ రాజు మరియు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కాకర్ల నాగార్జున,లారీ సుబ్బారాయుడు,బాలాంజనేయులు కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మొమెంటోలు మరియు శాలువాలతో సత్కరించారు. 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ వారిని ప్రత్యేకంగా గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్.కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అత్యుత్తమ మార్కులు సాధిస్తున్నాయని ప్రభుత్వం విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే అందుతుందని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటలైజేషన్ వంటి ఆధునిక సాంకేతిక విద్యా విధానం ద్వారా విద్యార్థులకు విద్యాబోధన చేయడం జరుగుతుందని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ మన ఊరు బడులను బలోపేతం చేసుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉందని, బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. టిడిపి మండలాధ్యక్షుడు కాకర్ల నాగార్జున మాట్లాడుతూ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు రాష్ట్ర విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తూ,గతంలో ఎన్నడూ లేడు విధంగా పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటేలా చేశారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సర్వేపల్లి విద్యార్థి మిత్ర కిట్టు ద్వారా పుస్తకాలు,యూనిఫామ్,షూ,బెల్ట్,బ్యాగ్ మొదలగు వస్తువులను ఉచితంగా అందివ్వడం జరుగుతుందని,నాణ్యమైన విద్యతో పాటు రుచిడశుచితో కూడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం జరుగుతుందని,మన ఊరు పిల్లలందరినీ మన ఊరు బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని తెలిపారు.తదుపరి మండల ప్రజాప్రతినిధులు, మండల విద్యాశాఖ అధికారులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులతో కలిసి "బడి పిలుస్తోంది" ఇంటింటికీ ప్రచార రథాన్ని కె.వి.ఎన్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రచార ర్యాలీ మండలంలోని ప్రధాన వీధుల్లో ఉత్సాహభరితంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో భాగంగా,అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల ఘన ఊరేగింపు,ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు ఎన్రోల్మెంట్ పత్రాల అందజేత,మానవహారం మరియు అవగాహన ర్యాలీ,ప్రభుత్వ విద్య ప్రాముఖ్యతపై విద్యార్థులు కోలాటం ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు కేబీఎన్ కుమార్,ఏ.ఎం.ఓ చంద్రశేఖర్ నాయుడు,తిరుపతి జిల్లా ఐటీ సెల్ ఇంచార్జ్ ధనుంజయ నాయుడు మరియు మండల విద్యాశాఖ అధికారులు కాజా మొయిద్దీన్, ఈశ్వరయ్య,పాఠశాల కమిటీ చైర్మన్ శివశంకర్ రాజు, మండల నాయకులు కాకర్ల నాగార్జున,లారీ సుబ్బరాయుడు, బాలాంజనేయులు, వెంకటేశ్వరరాజు తో పాటు మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సి.ఆర్.ఎం.టి లు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫిర్యాదులు లేని జిల్లాగా నంద్యాల రూపుదిద్దాలి

## - జిల్లా కలెక్టర్ రాజకుమారి - ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో ప్రజా ప్రతినిధులతో కలిసి పీజీఆర్ఎస్ కార్యక్రమాలు




నంద్యాల, మే 11 : ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే పూర్తిస్థాయిలో పరిష్కరించి, ప్రజా ఫిర్యాదులు లేని జిల్లాగా నంద్యాలను తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం వివిధ అంశాలపై జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం ఉదయం 9.30 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని క్రమబద్ధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎదురయ్యే సమస్యలపై అవగాహన పెంపొందించేందుకు ఆర్డీఓలు తప్పనిసరిగా జిల్లా కేంద్రంలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరుకావాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించే లక్ష్యంతో ప్రతి నెలలోని శుక్రవారాల్లో నియోజకవర్గాల వారీగా ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒకే వారంలో అన్ని సమస్యలు పరిష్కరించడం సాధ్యం కాకపోవడంతో, నెలలోని అన్ని శుక్రవారాల్లో ఒకే నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా సమస్యలను సమగ్రంగా పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా 134-ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మే నుంచి జూన్ వరకు, 135-శ్రీశైలం నియోజకవర్గంలో జూన్ నుంచి జూలై వరకు, 136-నందికొట్కూరు నియోజకవర్గంలో జూలై నుంచి ఆగస్టు వరకు, 138-పాణ్యం నియోజకవర్గంలో ఆగస్టు నుంచి సెప్టెంబర్ వరకు, 139-నంద్యాల నియోజకవర్గంలో సెప్టెంబర్ నుంచి అక్టోబర్ వరకు, 140-బనగానపల్లె నియోజకవర్గంలో అక్టోబర్ నుంచి నవంబర్ వరకు, 141-డోన్ నియోజకవర్గంలో నవంబర్ నుంచి డిసెంబర్ వరకు ప్రతి శుక్రవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సదరు కార్యక్రమాల రోజుల్లో ప్రజా ప్రతినిధులు ఆయా నియోజకవర్గాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ సెలవులు వచ్చిన సందర్భంలో గురువారం లేదా శనివారం నిర్వహించే అవకాశం ఉంటుందని, అవసరమైతే సెలవు రోజుల్లో కూడా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి మండల, మున్సిపల్, కలెక్టరేట్ అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ఆర్థిక, ఆర్థికేతర అంశాల్లో నంద్యాల జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే స్థూల దేశీయోత్పత్తి సూచికల్లో 18వ స్థానం, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లలో మెరుగైన ప్రగతి నమోదు చేసినట్లు తెలిపారు. మండలాల్లో తాగునీటి, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా పంచాయతీ మరియు మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చర్యలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు.

# సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం

ఒంగోలు, మే 11 : ప్రతి వర్షం నీటి బొట్టును ఒడిసి పట్టి, భూగర్భ జలాన్ని పెంచడమే లక్ష్యంతో ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన జలధార -- జలహరతి -- సాగునీటి సంఘాల భాధ్యత కార్యక్రమాన్ని జిల్లా లో ప్రతిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జలవనరులు, డ్వామా, గ్రౌండ్ వాటర్ శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై జిల్లాలో చేపడుతున్న జలధార -- జలహరతి -- సాగునీటి సంఘాల భాధ్యత కార్యక్రమం పురోగతిపై క్షుణ్ణంగా సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతో జలధార -- జలహరతి -- సాగునీటి సంఘాల భాధ్యత కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్నందున ప్రజలు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు, సాగు నీటి సంఘాల సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని నీటి సంరక్షణ కార్యక్రమాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడికక్కడ వర్షపు నీటిని ఒడిసి పట్టి, భూగర్భ జలాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. వంద రోజుల ప్రణాళికతో జలధార కార్యక్రమం కింద ప్రజల భాగస్వామ్యంతో ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేసి అన్ని గ్రామాల్లో నీటి నిల్వకు అవకాశం ఉన్న పనులను చేపట్టేలా ప్రణాలికలు రూపొందించడం జరిగింది.

# ఇంటర్మీడియట్ సప్లమెంటరీ, బెటర్మెంట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

బాపట్ల మే 11 : ఇంటర్మీడియట్ సప్లమెంటరీ, బెటర్మెంట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్ జరిగింది. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తిచేసిన విద్యార్థులకు బెటర్మెంట్ ద్వారా అధికంగా మార్కుల తెచ్చుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని కలెక్టర్ చెప్పారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సప్లిమెంటరీ, బెటర్మెంట్ పరీక్షలు ఈనెల 21వ తేదీ నుంచి జూన్ రెండో తేదీ వరకు జరుగుతా యన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. 10,132 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని వివరిం చారు. అందులోనే 3,984 మంది ఒకేషనల్ ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తారన్నారు.

# పీఠాధిపతులను దర్శించుకున్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి



రైల్వే కోడూరు ( ప్రజాసీమ ): తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నందు మంత్ర మహేశ్వరి, శ్రీ శక్తి పీఠాధిస్వరి, మాతాజీ శ్రీ శ్రీ శ్రీరమ్యానంద భారతి మహాస్వామిని వారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్న గుంతకల్లు రైల్వే డిఆర్పిసి సభ్యులు, రాయలసీమ బూత్ కమిటీ సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి.

# నూతన విద్యా సంవత్సరంలో 10 వ తరగతి విద్యార్థులందరూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణులు కావాలి






(ప్రజా సీమ)మచిలీపట్నం మే 11: నూతన విద్యా సంవత్సరంలో 10 వ తరగతి విద్యార్థులందరూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణులు కావాలని ఆ దిశగా ఇప్పటినుండే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో మండల విద్యాధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి 2026-27 విద్యా సంవత్సరంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఈ విషయం తీవ్రంగా పరిగణించి అందరూ సమన్వయంతో ఇప్పటినుండే ఒక పద్ధతి ప్రకారం కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని విద్యార్థులకు పరీక్షలు పెడుతూ సరైన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. విద్యార్థులందరినీ ఒకే మాదిరిగా చూడకుండా చదువుకునే వారిని, చదవలేని వారిని వేరు వేరు చేసి, సరిగా చదవక తక్కువ మార్కులు వచ్చే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. కచ్చితంగా ఉత్తీర్ణులు కారు అని అనుకునే విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పరీక్షల్లో విద్యార్థుల మార్కులు గమనించేందుకు వీలుగా ఒక యాప్ను సిద్ధం చేయాలన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా పునఃశ్చరణ శిక్షణా తరగతులు నిర్వహించుటకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులతో కూడా సమావేశం నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించాలన్నారు. సానుకూల దృక్పథంతో ఆలోచించి ఇప్పటినుంచే శ్రద్ధ వహిస్తే నూటికి నూరు శాతం ఫలితాలు సాధించవచ్చన్నారు. నియోజకవర్గం వారీగా ప్రధానోపాధ్యాయులతో కూడా ఒక కార్యశాల నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. పాఠశాలలకు సరిగా హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులతో, గ్రామంలోని పెద్దలతో, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించి సరైన అవగాహన కలిగించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి సరిగా చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. మాతృభాష తెలుగులో 340 మంది తప్పిపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఇలా ఎందుకు జరిగిందని ప్రధానోపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇకపై అలా జరగకూడదని స్పష్టం చేస్తూ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలోనీ 6 పాఠశాలల్లో 50 శాతం కంటే తక్కువ మంది విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణులు కావడం సరైనది కాదని, తప్పులను సరిదిద్దుకుంటూ ఇకనైనా నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో సర్వ శిక్ష ఏపీసి కుమిదిని సింగ్, విద్యాశాఖ ఉపవిద్యాధికారి శేఖర్ సింగ్, రవికుమార్, ఎన్ఐసి ఏడిఐఓ సెల్వినా, పలువురు ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కంకిపాడు మోడల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన హోంమంత్రి వంగలపూడి అనిత



(ప్రజా సీమ) మే 11: (కంకిపాడు): కంకిపాడులో ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన మోడల్ పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని సోమవారం రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు సాంకేతిక సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ భవనాన్ని నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుమారు రూ.2.75 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో వాహనాల పార్కింగ్, మొదటి అంతస్తులో పోలీస్ స్టేషన్ కార్యాలయం, రెండో అంతస్తులో సర్కిల్ కార్యాలయం, మూడో అంతస్తులో సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన హోంమంత్రి అనితకు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి, రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రతి అంతస్తులోని గదులు, సాంకేతిక వనరులు, ప్రజలకు అందించనున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కంకిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన 25 ఐపీ ఆధారిత లైవ్ కెమెరాలను కూడా హోంమంత్రి ప్రారంభించారు. మానిటరింగ్ స్టేషన్ ద్వారా వాటి పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే గన్నవరం నియోజకవర్గంలోని ఆత్కూరులో నూతన పోలీస్ స్టేషన్ భవనాలను కూడా హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి కొల్లు రవీంద్ర కలిసి ప్రారంభించారు. అనంతరం రూ.1.20 కోట్ల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, మహిళలపై నేరాల నియంత్రణలో కృష్ణాజిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమన్నారు. నేరాల నియంత్రణలో జిల్లా రాష్ట్రవ్యాప్తంగా నాలుగో స్థానం పొందడం ఆనందదాయకమని పేర్కొన్నారు. మహిళల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలు అందిస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగానికి, జిల్లా ఎస్పీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పోలీసింగ్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హోంమంత్రి పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో కూడిన పోలీస్ స్టేషన్లు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందిస్తాయని, మహిళలు, చిన్నారులు భయపడకుండా పోలీస్ స్టేషన్లకు వచ్చి తమ సమస్యలను తెలియజేసే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్ , యార్లగడ్డ వెంకట్రావు, టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, జనసేన జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, ఎంపీపీ విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఎ.ఐ వినియోగించండి... వృత్తి నైపుణ్యం పెంపొందించండి



గుంటూరు, మే 11 : ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ (ఎ.ఐ) వినియోగంతో వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవచ్చని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎ.ఐపై జిల్లా అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ స్వయంగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యూరోక్రాట్ మాత్రమే కాకుండా స్వయంగా టెక్నోక్రాట్ కూడా కావడంతో సవివరంగా, అనుభవ పూర్వకంగా ఎ.ఐ వినియోగం, ప్రయోజనాలు, ఏ స్థాయిలో, ఏ విధంగా వినియోగించుకోవాలి తెలిపారు. ఎ.ఐలో పొందుపరచ కూడని అంశాలను కూడా వివరించారు. ఎ.ఐ వినియోగంతో వృత్తిని సులభంగా నిర్వహించవచ్చని, సమయం ఎంతో అదా అవుతుందని అన్నారు. ఎ.ఐకు కొంత డేటా ఇవ్వడంతో మనకు అవసరమగు రీతిలో ఆఫీస్ నోట్, ఉత్తర ప్రత్యుత్తరాలు అందించగలదని చెప్పారు. ఎ.ఐ అందించిన వివరాలను విధిగా సరిచూడాలని, పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని స్పష్టం చేశారు. ఎ.ఐలో వివిధ కంపెనీలకు చెందిన యాప్ లు ఉన్నాయని, వాటిలో మంచి వివరాలు అందించగల యాప్ ను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి,హౌరెవిన్యూ డివిజనల్ అధికారి కె. శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
దినపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక







# రెండేళ్లలో సోమశిల హై లెవెల్ కెనాల్ ను పూర్తి చేసి మర్రిపాడు మండలానికి సాగునీరు అందించడమే లక్ష్యం

**- మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి**

**- పల్లవోలు గ్రామంలో శ్రీ సీతారాముల స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్టా పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**- గత పదేళ్లలో మర్రిపాడు మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు పది రూపాయలు కూడా హై లెవెల్ కెనాల్ కోసం ఖర్చు చేయలేదని మంత్రి ఆనం వ్యాఖ్య**

**- హై లెవెల్ కెనాల్ ను పూర్తి చేసి మర్రిపాడు చివరి భూములకు నీరందిస్తాం : మంత్రి ఆనం**



మర్రిపాడు, మే 11 : సోమశిల హై లెవెల్ కెనాల్‌ను పూర్తి చేసి మర్రిపాడు మండలంలోని చివరి భూముల వరకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం మర్రిపాడు మండలం పల్లవోలు గ్రామంలోని శ్రీ సీతారాముల స్వామి దేవస్థానంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టా పూజా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం గ్రామ పంచాయితీలో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించిన ఐదు సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హై లెవెల్ కెనాల్ రూపకల్పన తమ హయాంలోనే జరిగిందని, దానిని పూర్తి చేసేది కూడా తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. గత పదేళ్లలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం భూసేకరణ పనులు జరుగుతున్నాయని, కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రెండేళ్లలో పనులు పూర్తి చేసి మర్రిపాడు మండలానికి సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం తీసుకురావడమే తమ సంకల్పమన్నారు. పల్లవోలు గ్రామంలోని శ్రీ సీతారాముల ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం తనకు మహాభాగ్యమని మంత్రి పేర్కొన్నారు. ధూప దీప నైవేద్యం పథకం ద్వారా ఆలయానికి ప్రతి నెల రూ. 10 వేల నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ హిందూ ధర్మం, సనాతన సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తోందన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఆలయాల పరిస్థితి దయనీయంగా మారిందని, ప్రస్తుతం దేవాలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. సామాజిక పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్లు, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మర్రిపాడు మండలంలో ఇప్పటివరకు 144 కుటుంబాలకు రూ. 1.30 కోట్లకు పైగా సహాయం అందించామని, ఈరోజు ముగ్గురు లబ్ధిదారులకు రూ. 2.47 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. పల్లవోలు గ్రామ గిరిజన కాలనీలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ల స్థలాలు కేటాయించి గృహాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

# అంబరాన్ని అంటిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ జన్మదిన వేడుకలు"

**-దర్శి టిడిపి కార్యాలయం వద్ద కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ జన్మదిన వేడుకలు.**



దర్శి, మే 11 : దర్శి ప్రజల రుణం తీర్చుకుంటా మీ అభిమానం చూస్తుంటే నేను ఓడిపోలేదు నేను గెలిచాను మీ హృదయాలలో గెలిచాను అని ఆనందపడుతున్నాను. నేను దర్శిలో గెలుస్తాను మిమ్మల్ని గెలిపిస్తాను మీకు అభివృద్ధి ఏమిటో చూపిస్తాను. ఇప్పటికే చూశారు రెండేళ్ల కూటమిపాలనలో దర్శి ప్రజలతో నా ప్రయాణం అభివృద్ధి ఎజెండాగా కులమతాలకతీతంగా ముందుకు సాగుతున్నాను. ఊరురా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాము. దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాను ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు, ఉ పముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు గారు ఆంధ్ర రాష్ట్ర కోసం ప్రజల అభివృద్ధి కోసం ప్రజలకు మేలు చేయాలన్న తలంపుతో పడుతున్న కష్టం చూస్తున్నాం. అదే స్ఫూర్తితో నేను మీకు సేవకురాలుగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమం ప్రతి గడపకు చేర్చే బాధ్యత నేను తీసుకున్నాను. ఒకటవ తేదీ ఇంటింటికి వెళుతున్నాం పెన్షన్లను పంపిణీ చేస్తున్నాం. కూటమి ప్రభుత్వ అందించే పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం. మౌలిక సదుపాయాల కల్పన, తాగుసాగునీటి వసతి, దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యం తో మనం అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్ళాము. మీరు చూస్తున్నారు రెండేళ్ల కూటమి పాలనలో అభివృద్ధి తప్ప అరాచకం విధ్వంసం లేకుండా ప్రశాంతమైన దర్శిని మనం చూడగలుగుతున్నాం. నేను వారంలో ఐదు రోజులు మీతో ఉంటున్నాను ప్రజల కోసం పనిచేస్తున్నాను ప్రజాసేవ చేస్తున్నాను దర్శి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాను. నియోజకవర్గంలో ఉంటాను ప్రజలతో తిరుగుతాను ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను లేదంటే సచివాలయానికి వెళతాను మంత్రులను, అధికారులను కలుస్తాను. ఏ పథకం ద్వారా మనకు మేలు జరుగుతుందని మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేసి సాధిస్తాను. అలా దర్శి నియోజకవర్గంలో అనేక ప్రాజెక్టులను మనం ముందుకు తీసుకు వెళ్ళగలిగాం. మన కూటమి పాలనలో 10 కోట్లతో మొగిలిగుండం ప్రాజెక్టును తాళ్లూరు ప్రాంతానికి అందజేయగలిగాం. అదేవిధంగా శాశ్వత తాగునీటి అవసరాలు తెచ్చే అమృత పథకం త్వరలో దర్శిలో ప్రారంభం కాబోతుంది. ఎలాంటి లో వోల్టేజీ సమస్యలు లేకుండా తాళ్లూరులో, ఉల్లగల్లులో, కురిచేడులో దాదాపు 20 కోట్లతో సబ్ స్టేషన్లను ఏర్పాటు చేసుకున్నాం. పేదల ఇళ్లల్లో వెలుగులు నింపేందుకు సోలార్ ప్రాజెక్టులను తీసుకువచ్చాము. దర్శి పట్టణంలో మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలకు దాదాపు 5 కోట్లు ఖర్చు చేశాం. గ్రామీణ రోడ్లకు దాదాపు 20 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. అదేవిధంగా ఐదు కోట్లతో ఆర్ అండ్ బి రోడ్లను నిర్మించుకున్నాం. గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు దర్శి పర్యటనలో ఇచ్చిన హామీలను ముందుకు తీసుకు వెళ్ళాం. తూర్పు వీరాయపాలెం లో పట్టాల పంపిణీ, రోడ్ల అభివృద్ధికి కృషి చేశాం. దర్శిలో మినీ స్టేడియం నిర్మాణం ఒక వరంగా చెప్పవచ్చు. టిటిడి కళ్యాణ మండప నిర్మాణం చక చక జరుగుతున్న విషయం మీరు చూస్తున్నారు. అన్నా క్యాంటీన్ ను ప్రారంభించుకున్నాం. డిగ్రీ కళాశాల పక్కా భవనాలకు మార్గం సుగమనమైంది. ఆర్టీసీ డిపో నిర్మాణానికి కృషి చేస్తున్నాం. దర్శి ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ ను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాం. మూడు కోట్లతో ఎన్ఎస్పి లైనింగ్ పనులను చేపట్టబోతున్నాం. దాదాపు నియోజకవర్గంలో 200 కోట్లకు పైగా ఈ రెండేళ్ల కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు తీస్తుందని గర్వంగా చెప్పుకోవచ్చు. దాదాపు పది కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఘనత మన అందరిది. నిత్యం మీతో ఉ ంటున్నాను మీ సమస్యలు తెలుసుకుంటున్నాను. మీ అండగా నిలుస్తున్నాను. దర్శి ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను లేకుండా చేయాలన్న లక్ష్యంతో వలసలను నివారించేందుకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు నిరంతరం నేను ఆలోచన చేస్తున్నాను. యువతకు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నాము. ప్రజలందరికీ ఆరోగ్యం ఉండాలని మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నాము. ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈ రెండేళ్ల కూటమిపాలనలో జరుగుతుంది. మీరు గతంలో ఐదేళ్లు వైసిపి పాలను చూశారు ఏం చేశారు వర్గవైశ్యమ్యాలు, కుల మతాలు, విధ్వంసాలు, ప్రజలపై దాడులు అక్రమ కేసులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. మన కూటమిపాలనలో అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళుతున్నామని సగర్వంగా చెబుతున్నాను. అభివృద్ధి ఎజెండాగా వెళుతున్నము. మనకూటమి ప్రభుత్వాన్ని ఆదరించండి, అభిమానించండి, దీవించండి నన్ను మీ కుటుంబ సభ్యురాలుగా భావించి నా అండగా నిలబడండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం జెండాను ఎగరవేదం కలిసికట్టుగా ముందుకు వెళదాం. గతా అసెంబ్లీ ఎన్నికలలో జరిగిన తప్పిదాన్ని సరి చేసుకుందాం తెలుగుదేశానికి బలమైన దర్శి నియోజకవర్గంలో జెండా ఎగర వేద్దాం తెలుగుదేశం అడ్డా అని నిరూపిద్దాం. ఇక్కడ నాయకులు కార్యకర్తలు బలమైన వారు దర్శి లో పార్టీ చాలా బలంగా ఉంది మనం మనకు మనం బలహీనం చేసుకోవద్దు కలిసికట్టుగా ముందుకు వెళదాం. స్థానిక సంస్థల్లో మన సత్తా చాటుదాం. ఈ సందర్భంగా నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తూ నాను. నియోజకవర్గం లోని మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, పిడతల నెమిలయ్య, మారెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, మహిళలు, టిడిపి జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరైన టిడిపి, కూటమి శ్రేణులు. కోలాహలంగా డాక్టర్ లక్ష్మీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి

**– నేటి పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 13 అర్జీల స్వీకరణ.**

భీమవరం, (ప్రజా సీమ): పోలీస్ స్టేషన్లకు వచ్చే సామాన్యుల సమస్యల పట్ల స్పందించడంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకూడదని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి, ఐ.పి.ఎస్ గారు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం గొల్లలకోడేరులోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (మీకోసం) కార్యక్రమంలో ఎస్పీ గారు స్వయంగా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఫిర్యాదుదారులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో పోలీస్ శాఖను ఆశ్రయిస్తారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు. స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కేవలం తాత్కాలిక ఉ పశమనం కాకుండా, సమస్య మళ్లీ పునరావృతం కాకుండా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. సమస్యను విన్న వెంటనే సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో ఎస్పీ గారు స్వయంగా ఫోన్లో మాట్లాడి, బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ వారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి మొత్తం 13 అర్జీలు వచ్చాయి.

ఇందులో ప్రధానంగా కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు వంటి సివిల్ వివాదాలతో పాటు.. ఆధునిక కాలంలో సవాలుగా మారుతున్న సైబర్ మోసాలు, ఆన్‌లైన్ మోసాలు, అధిక వడ్డీల వేధింపులు మరియు ప్రేమ పేరుతో మోసం వంటి అంశాలపై బాధితులు ఎస్పీ గారికి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ప్రతీ ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించిన ఎస్పీ గారు, చట్టపరంగా న్యాయం చేస్తామని బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం డీఎస్పీ శ్రీ డి. విశ్వనాథ్ గారు, జిల్లా జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ గారు మరియు ఇతర కార్యాలయ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ



# ఆరోగ్యం





## షుగర్ వ్యాధిలో కొత్త రకం..భయాందోళనలు పుట్టిస్తున్న

షుగర్ వ్యాధి లేదా డయాబెటిస్ పేరు వింటేనే చాలామంది హడలెత్తిపోతారు. మనదేశంలో కోట్ల మందిని వేధిస్తున్న సమస్య ఇది. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువమంది షుగర్ వ్యాధిగ్రస్థులు ఉన్నది కూడా మన దేశంలోనే. అందుకే మనదేశాన్ని వరల్డ్ డయాబెటిస్ రాజధాని అని కూడా పిలుస్తుంటారు. అయితే ఇప్పటిదాకా మనకు తెలిసిన డయాబెటిస్ లేదా మధుమేహం రెండు రకాలు మాత్రమే. టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్ గురించి మాత్రమే ఇప్పటిదాకా సామాన్య జనానికి తెలిసేది. అయితే టైప్ 5 డయాబెటిస్ ఇప్పుడు కొత్తగా తెరపైకి వచ్చింది. పోషకాహార లోపం ఉన్న టీనేజర్లు, యువకులను ఎక్కువగా బాధిస్తున్న ఓ కొత్త రకం డయాబెటిస్ ను సైంటిస్టులు గుర్తించారు. ఏప్రిల్ 7,2025 నుంచి ఏప్రిల్ 10 వరకు థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ లో నిర్వహించిన వరల్డ్ డయాబెటిస్ కాంగ్రెస్ 2025 వేదికగా ఇంటర్నేషన్ డయాబెటిస్ ఫెడరేషన్ దీనిని అధికారికంగా టైప్ 5 డయాబెటిస్ గా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 2.5 కోట్ల మందికి టైప్ 5 డయాబెటిస్ బారిన పడ్డారని అంచనా. వీరిలో ఎక్కువగా ఆసియా,ఆఫ్రికా దేశాలకు చెందినవాళ్లే ఉన్నట్లు అంచనా. ఆశ్చర్యకరంగా..చాలామందికి ఇన్సులిన్ కూడా అసరం లేకుండా ఉంది. వాస్తవానికి టైప్ 1 డయాబెటిస్ లో ఇంజెక్షన్లు తప్పనిసరి కానీ దీని పరిస్థితి వేరుగా ఉంది.

ఈ రకమైన డయాబెటిస్ ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఎప్పటినుంచో ఉన్నప్పటికీ సరైన అవగాహన లేక చాలామంది దీన్ని టైప్ 1 లేదా టైప్ 2 డయాబెటిస్ గా పొరబడ్డారు. అయితే ఇప్పుడు డాక్టర్ మెరెడిత్ హాక్సిన్ నేతృత్వంలోని పరిశోధనలు ఈ వ్యాధికి ప్రత్యేక గుర్తింపుని తీసుకొచ్చింది. టైప్ 5 డయాబెటిస్ అంటే ఏమిటి? సాధారణంగా దీనిని పోషకాహార లోపం సంబంధిత డయాబెటిస్ అని కూడా అంటారు. చిన్న వయస్సులో సరైన పోషహాకారం అందని బలహీనంగా ఉండే వ్యక్తు..టైప్ 2 డయాబెటిస్ ఊబకాయం,ఇన్సులిన్ నిరోధకతతో ముడిపడి ఉండగా..టైప్ 5 డయాబెటిస్ మాత్రం పోషకాహారం సరిగ్గా లేకపోవడం వల్ల క్లోమం సరిగ్గా డెవలప్ అవకపోవడం వల్ల వస్తుంది. టైప్ 5 డయాబెటిస్ ఉన్నోళ్లలో ఇన్సులిన్ ఉత్పత్తి తక్కువ ఉంటుంది..అయితే టైప్ 2 డయాబెటిస్ వాళ్లలో ఉండే మాదిరి శరీరం ప్రతిస్పందించకపోవడంలా ఉండదు. అందుకే టైప్ 5 డయాబెటిస్ ఉన్నోళ్లకి ఇన్సులిన్ ఇంజెక్షన్లు అక్కర్లుదు. కేవలం నోటి మెడిసిన్ తోనే దీన్ని కంట్రోల్ చేయవచ్చు.

## మహారాష్ట్ర స్పెషల్ కంద పోహా..





మహారాష్ట్రలో చాలామంది పొద్దున్నే బ్రేక్ ఫాస్ట్ లోకి కంద పోహా తింటుంటారు. దీనిని అటుకుల ఉప్మా అని మన దగ్గర అంటుంటారు. దీనిని బ్రేక్ ఫాస్ట్ గా,డిన్నర్ గా లేదా స్నాక్ గా ఎలా అయినా తినొచ్చు. పిల్లల నుంచి వృద్ధుల వరకు అన్ని వయస్సుల వారికి నచ్చే వంటకం ఇది. ఒక్కసారి టేస్ట్ చేశారంటే మాత్రం మళ్లీ మళ్లీ చేసిపెట్టాలని ఇంట్లోవాళ్లని సతాయించడం గ్యారెంటీ. మహారాష్ట్ర స్పెషల్ కంద పోహాని ఇంట్లో ఎలా తయారుచేసుకోవాలి, దీని తయారీకి ఏమేం పదార్థాలు కావాలో ఇప్పుడు చూద్దాం.

కంద పోహా తయారీకి కావలసిన పదార్థాలు -అటుకులు -బంగాళదుంప -పల్లీలు -ఆయిల్ -నిమ్మరసం -పచ్చిమిర్చి తరుగు -ఉల్లిపాయ తరుగు -కరివేపాకు -కొత్తిమీర తరుగు.

-ఆవాలు -జీలకర్ర -ఇంగువ -పసుపు -ఉప్పు -చక్కెర.

కంద పోహా తయారీ విధానం -ముందుగా 2 కప్పుల అటుకులని జల్లెడలో వేసి బాగా జల్లించుకోవాలి. -తర్వాత అటుకులలో 300 %ఎశ్రీ% నీళ్లు పోసి ప్రతి అటుకు తడిచేలా బాగా కలిపి పావుగంటసేపు పక్కన పెట్టుకోండి. ఎక్కువ నీళ్లు పోశారంటే ముద్ద అయిపోతుంది. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 3 టేబుల్ స్పూన్ ఆయిల్ పోసి వేడి చెయ్యండి. -ఆయిల్ వేడెక్కిన తర్వాత అందులో పావు కప్పు పల్లీలు వేసి తక్కువ మంట మీద ఎర్రగా వేపుకోవాలి. వేగిన పల్లీలను ఓ ప్లేట్ లోకి తీసి పక్కనపెట్టుకోండి.

-తర్వాత అదే నూనెలో 1 టీస్పూన్ ఆవాలు వేసి చిటపటలాడేదాకా వేగాక అందులో 1 టీస్పూన్ జీలకర్ర, 2 పచ్చిమిర్చి సన్నని తరుగు,రెండు చిటికెళ్ల ఇంగువ,2 రెమ్మల కరివేపాకు వేసి వేపుకోవాలి. -తర్వాత అందులో రెండు ఉల్లిపాయల సన్నని తరుగు వేసి 2 నిమిషాలు వేపుకోవాలి. ఉల్లిపాయలు మరీ మెత్తబడేదాకా వేపకూడదు. -తర్వాత అందులో చెక్కు తీసి చిన్నగా కట్ చేసిన 1 బంగాళదుంప ముక్కలు, చిటికెడు పసుపు, సరిపడా ఉప్పు, ముప్పావు టీస్పూన్ చక్కెర వేసి బంగాళదుంప ముక్కల్లో పచ్చివాసన పోయేదాకా వేపుకోవాలి. -తర్వాత అందులో 3 టేబుల్ స్పూన్ల నీళ్లు పోసి బాగా కలిపి మూతపెట్టి మీడిమం మంటమీద మగ్గనివ్వాలి. దీనికి 7-8 నిమిషాల సమయం పడుతుంది.

-తర్వాత అందులో తడిపి ఉంచుకున్న అటుకులు వేసి మొత్తం కలిసేలా కలుపుకోవాలి. -తర్వాత పాన్ అంచుల వెంట 3 టేబుల్ స్పూన్ల నీళ్లు పోసి కదపకుండా మూతపెట్టి మీడిమం మంటమీద 5-6 నిమిషాలు అలా వదిలేయండి. -తర్వాత స్టవ్ ఆపేసి అందులో వేయించుకున్న పల్లీలు, కొత్తిమీర తరుగు, నిమ్మరసం పిండి బాగా కలపండి. అంతే కంద పోహా రెడీ.




## కూరగాయలే అవసరం లేని రాయలసీమ స్పెషల్ ఎండుమిర్చి పప్పు..





రాయలసీమ అంటే చాలామందికి అక్కడివాళ్లు చేసే మర్యాదలు, ఫ్యాక్షన్ వంటివి మనసులో మెదలుతూ ఉంటాయి. ఇప్పుడైతే అక్కడ ఫ్యాక్షన్ కనుమరుగైందని చెప్పొచ్చు. రాయలసీమ అంటే వంటలకు కూడా చాలా చాలా ఫేమస్. రాయలసీమలో పుట్టినవాళ్లకి మిగతా ప్రాంతం వాళ్లకన్నా కొంచెం ఎక్కువగానే పౌరుషం ఉంటుందని సహజంగా అంటుంటారు. అయితే చాలామంది సీమ ప్రజలు దీనికి తాము తినే ఫుడ్ కారణమని కూడా చెబుతుంటారు. రాయలసీమలో చాలామంది తరుచుగా తినే ఎండుమిర్చి పప్పు మీరెప్పుడైనా తిన్నారా? తినకపోతే ఖచ్చితంగా ట్రై చేసి తీరాల్సిందే. అన్నం లేదా జొన్న రొట్టెలలో రాయలసీమ స్టైల్ లో తయారుచేసే ఎండుమిర్చి పప్పుని కలుపుకుని తింటుంటే స్వర్గమే. రాయలసీమ స్పెషల్ ఎండుమిర్చి పప్పు ఇంట్లోనే తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

ఎండుమిర్చి పప్పు తయారీకి కావలసిన పదార్థాలు -ఆయిల్ -కందిపప్పు -చింతపండు -ఉల్లిపాయ -ఎండుమిర్చి -ఆవాలు -ధనియాలు -వెల్లుల్లి -శెనగపప్పు -మినపప్పు -జీలకర్ర -పసుపు -చింతపండు -కరివేపాకు -కొత్తిమీర.

ఎండుమిర్చి పప్పు తయారీ విధానం -ముందుగా కుక్కర్ 1 టేబుల్ స్పూన్ ఆయిల్ వేడి చేసి అందులో అరకప్పు కండిపప్పు వేసి మంచి సువాసన వచ్చేదాకా వేయించండి. -తర్వాత అందులో 1 ఉల్లిపాయ తరుగు, అర టీస్పూన్ జీలకర్ర, పావు టీస్పూన్ పసుపు, కొద్దిగా చింతపండు, 10-12 కారంగా ఉండే ఎండుమిర్చి ముక్కలు వేసి వేయించండి.

-కొద్దిగా ఉల్లిపాయలు,ఎండుమిర్చి వేగినత తర్వాత అందులో రెండున్నర కప్పుల నీళ్లు పోసి మూతపెట్టి మీడియం మంటమీద 5 విజిల్స్ వచ్చేదాకా ఆగండి. -తర్వాత మూతతీసి దానిని పప్పు గుత్తితో మెత్తగా మాష్ చేయాలి. -తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి అందులో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి లేదా నూనె వేడి చేసి అందులో పావు చెంచా మెంతులు వేసి ఎర్రగా వేయించాలి. -మెంతులు వేగి తర్వాత అందులో అర టీస్పూన్ ఆవాలు, అర టీస్పూన్ నలిపిన ధనియాలు, 5 కచ్చిపచ్చిగా దంచిన వెల్లుల్లి, 1 టీస్పూన్ శెనగపప్పు, 1 టీస్పూన్ మినపప్పు, అర టీస్పూన్ జీలకర్ర, 1 రెబ్బ కరివేపాకు వేసి తాళింపు ఎర్రగా వేపుకోవాలి. -తర్వాత మెత్తగా మాష్ చేసిన పప్పుని తాళింపు బాండీలో వేసుకొని,ఇందులోని రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపండి. -తర్వాత కొద్దిగా కొత్తిమీర చల్లి దించుకోవడమే. అంతే ఎండుమిర్చి పప్పు రెడీ. పప్పు మరీ గట్టిగా అనిపిస్తే కొంచెం వేడి నీళ్లు కలుపుకోండి.

## అలేఖ్య చిట్టి పికిల్స్ చికెన్ పచ్చడి ఎలా చేసుకోవాలో తెలుసా?



చికెన్ పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు బోన్‌లెస్ చికెన్ - 1 కేజీ నూనె - 1/2 కేజీ అల్లం వెల్లుల్లి పేస్ట్ - 5 టేబుల్ స్పూన్లు ఉప్పు - 50 గ్రాములు పసుపు - 1 టీ స్పూన్ కారం - 50 గ్రాములు (లేదా మీ రుచికి తగినంత) మెంతి పొడి - 1 టేబుల్ స్పూన్ ఆవాల పొడి - 2 టేబుల్ స్పూన్లు నిమ్మరసం - 3 టేబుల్ స్పూన్లు వెల్లుల్లి రెబ్బలు - 8-10 (చిన్నగా కట్ చేసుకోవాలి) కరివేపాకు - కొద్దిగా ఆవాలు - 1 టీ స్పూన్

చికెన్ పచ్చడి తయారీ విధానం: చికెన్ పచ్చడి తయారీకి ముందుగా మంచి, బోన్ లెస్ చికెన్ తీసుకోవాలి. ఈ చికెన్‌ను శుభ్రంగా కడుక్కొని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ముక్కలన్నీ సమాంతరంగా ఉండేలా చేసుకోవాలి. అలాంటప్పుడే చికెన్ పచ్చడి తయారైన తరువాత ముక్కలు సరిగ్గా దంతాల కింద తగులుతాయి. అలాగే తిన్న ఫీలింగ్ కలుగుతుంది.

ఇప్పుడు ఒక గిన్నె తీసుకొని చిన్న చిన్నగా కట్ చేసుకున్న చికెన్ ముక్కలను అందులో వేసుకోవాలి. ఇప్పుడు అందులో ఉప్పు, పసుపు వేసుకొని బాగా కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక మందపాటి కడాయి తీసుకొని అందులో చికెన్ వేపుకోవడానికి సరిపడా నూనె పోసుకోవాలి. నూనె బాగా వేడయ్యాక.. అందులో చికెన్ ముక్కలను వేసుకొని వేయించుకోవాలి. ఆ చికెన్ ముక్కలు దోరగా, క్రిస్పీగా ఉండే విధంగా వేయించుకోవాలి.

ఇప్పుడు అదే నూనెలో ఆవాలు వేసుకోవాలి. ఆవాలు చిటపటలాడిన తరువాత అందులో కరివేపాకు, వెల్లుల్లి రెబ్బలు వేసుకోవాలి. ఆ తరువాత అల్లం పేస్ట్ వేసుకొని, అది పచ్చి వాసన పోయే వరకు బాగా వేయించుకోవాలి.

ఇప్పుడు అందులో ఫ్రై చేసి పెట్టుకున్న చికెన్ ముక్కలను వేసుకోవాలి. అలాగే ఇప్పుడు దానిపై ఉప్పు, కారం, మెంతుల పొడి, ఆవాల పొడి వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ మసాలాలు అంతా చికెన్‌కు పట్టుకునే విధంగా బాగా కలుపుకుంటూ ఉండాలి. ఆ తరువాత దానిపై ఒక నిమ్మకాయను కోసి దాని రసాన్ని పోసుకోవాలి. ఇప్పుడు మరోసారి బాగా కలిపి గ్యాస్ ఆఫ్ చేసుకొని పచ్చడిని కిందకు దించుకోవాలి. పచ్చడి పూర్తిగా చల్లారిన తరువాత దానిని ఒక సీసాలో నిల్వ చేసుకోవాలి. అంతే ఎంత రుచికరమైన అలేఖ్య చిట్టి పికిల్స్ ఫేమస్.. చికెన్ పచ్చడి సిద్ధమైనట్లే. ఈ స్టోరీలో మేము ఎవరినీ కించపరచడం లేదు. కేవలం వినోదం కోసం, మరియు మీకు చికెన్ పచ్చడిని ఎలా చేసుకోవాలి అనేది వివరించాము అంతే. ఇది కేవలం ఎడ్యుకేషన్ పర్పస్ కోసం మాత్రమే. ఎవరినీ కించపరిచేందుకు కాదు.

# సినిమా న్యూస్



## త్రిష, రాఖీ సావంత్: ఎవరికీ తెలియని బాండింగ్!



దళపతి విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఈ చారిత్రాత్మక సమయంలో, ఆయన వ్యక్తిగత జీవితంపై వస్తున్న రూమర్స్ హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా నటి త్రిషతో విజయ్ పెళ్లి వార్తలపై బాలీవుడ్ డ్రామా క్వీన్ రాఖీ సావంత్ చేసిన కామెంట్స్ సెన్సేషన్ సృష్టిస్తున్నాయి. కేవలం పెళ్లి గురించే కాకుండా, త్రిషతో తనకున్న పాత పరిచయాన్ని రాఖీ బయటపెట్టడం ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. చాలామందికి త్రిష అంటే ఒక స్టార్ హీరోయిన్ మాత్రమే తెలుసు. కానీ రాఖీ సావంత్ వెల్లడించిన దాని ప్రకారం.. వీరు కెరీర్ మొదట్లో కలిసి కష్టాలు పడ్డారట. రాఖీ ముంబైలో అవకాశాల కోసం వెతుకుతున్న సమయంలో, త్రిష కూడా మోడలింగ్‌తో తన ప్రయాణం మొదలుపెట్టి బాలీవుడ్ వైపు చూశారు. “మేమిద్దరం కలిసి స్ట్రగుల్ అయ్యాము, త్రిష నాకు చిన్నప్పటి నుండి తెలుసు” అని రాఖీ చెప్పడం వీరి మధ్య ఉన్న పాత బాండింగ్‌ను బయటపెట్టింది. విజయ్–త్రిషల పెళ్లి వార్తలపై స్పందిస్తూ ఆమె ఇలా తెలిపింది.. “వారిద్దరూ పెళ్లి చేసుకుంటే చూడాలని నాకు ఉంది. ఒకవేళ అది నిజమైతే, వారి మెహందీ ఫంక్షన్‌లో నేను స్పెషల్ డాన్స్ చేసి రచ్చ చేస్తాను” అని చెప్పుకొచ్చింది. విజయ్ పక్కన ఒక పాటలో నటించాలనే తన కోరిక తీరలేదని, కనీసం ఆయన పెళ్లి వేడుకలోనైనా డాన్స్ చేసి తన కల నెరవేర్చుకుంటానని ఆమె చేసిన వ్యాఖ్యలు కోలీవుడ్‌లో వైరల్ అవుతున్నాయి. ఒకవైపు విజయ్ తన రాజకీయ పార్టీ ‘తమిళగ వెట్రి కళగం’ ద్వారా అద్భుత విజయం సాధించి, ఈరోజు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కీలక సమయంలో ఆయన రెండో పెళ్లి గురించి, అది కూడా త్రిషతో అనే వార్తలు రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ వార్తలపై అటు విజయ్ కానీ, ఇటు త్రిష కానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఇవ్వన్నీ వట్టి పుకార్లు అని అయన ఫాన్స్ ఖండిస్తున్నారు . ‘గిల్లి’ జంట మళ్ళీ కలుస్తుందా?: విజయ్, త్రిష వెండితెరపై మోస్ట్ సక్సెస్ ఫుల్ జంట. ‘గిల్లి’, ‘తిరుపాచి’, ‘ఆతి’ వంటి సినిమాలతో అలరించిన ఈ జోడీ, 15 ఏళ్ల తర్వాత ‘లియో’లో కలిసి నటించి ప్రేక్షకులను మెప్పించింది. రీసెంట్‌గా ఒక వెడ్డింగ్ రిసెప్షన్‌లో వీరిద్దరూ కలిసి కనిపించడంతో ఈ డేటింగ్ రూమర్స్ మరింత ఊపందుకున్నాయి.

## దృశ్యం 3.. వెంకీ లేకున్నా మనోళ్లు రిసీవ్ చేసుకుంటారా?



మలయాళంలో సెన్సేషన్ క్రియేట్ చేసిన దృశ్యం ఫ్రాంచైజీకి తెలుగు ఆడియన్స్ లో కూడా స్పెషల్ క్రేజ్ ఉందన్న విషయం తెలిసిందే. మొదటి రెండు పార్టులు తెలుగులో వెంకటేష్, మీనా కాంబినేషన్ లో రీమేక్ అయ్యి మంచి విజయాలనుఅందుకున్నాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ను దర్శకుడు జీతూ జోసెఫ్ అద్భుతంగా మిక్స్ చేయడంతో కథ అన్ని భాషల ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు దృశ్యం 3 విషయంలో మాత్రం పరిస్థితి కాస్త భిన్నంగా కనిపిస్తోంది. మలయాళంలో మోహన్ లాల్ హీరోగా రూపొందిన దృశ్యం 3 మే 21న విడుదల కానున్నట్లు ఇప్పటికే అధికారిక ప్రకటన వచ్చింది. ట్రైలర్ కూడా విడుదలై మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. అయితే తెలుగులో ఈసారి ప్రత్యేక రీమేక్ ఉండదనే వార్తలు సోషల్ మీడియాలో గట్టిగా వినిపిస్తున్నాయి. మలయాళ వెర్షన్ ను నేరుగా తెలుగు డబ్బింగ్ తో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు టాక్ నడుస్తోంది. దీంతో తెలుగు ప్రేక్షకులు ఆ నిర్ణయాన్ని ఎలా రిసీవ్ చేసుకుంటారనే చర్చ మొదలైంది. ఇప్పటి వరకు దృశ్యం అంటే తెలుగు సినీ ప్రియులకు ముందుగా గుర్తొచ్చేది వెంకటేషే. ఆయన తన నేచురల్ యాక్టింగ్ తో ఆ పాత్రకు తెలుగు నేటివిటీని తీసుకొచ్చారు. కుటుంబ పెద్దగా, తన ఫ్యామిలీని రక్షించుకునే వ్యక్తిగా వెంకీ చూపించిన ఎమోషన్స్ ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేశాయి. అందుకే మూడో భాగంలోకూడా వెంకటేష్ నటిస్తారని చాలా మంది అభిమానులు భావించారు. కానీ తాజా సమాచారం ప్రకారం వెంకటేష్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగాఉన్నారని తెలుస్తోంది. త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆదర్శ కుటుంబంతో పాటు, తర్వాత అనిల్ రావిపూడితో మరో సినిమా చేస్తున్నారు. ఆ కారణాల వల్లే దృశ్యం 3 తెలుగు రీమేక్‌పై స్పష్టత రాలేదని తెలుస్తోంది. మరోవైపు హిందీలో అజయ్ దేవగణ్‌తో దృశ్యం3పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ ఏడాదిలోనే హిందీ వెర్షన్ కూడా ప్రేక్షకుల ముందుకు రానుందని సమాచారం. కానీ తెలుగులో మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన లేకపోవడం అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. ముఖ్యంగా ఇప్పుడు ఓటీటీ కాలంలో ఏ భాష సినిమా అయినా ప్రేక్షకులు వెంటనే చూసేస్తున్నారు. మలయాళ, హిందీ వెర్షన్లు విడుదలై ఓటీటీలోకి వచ్చిన తర్వాత తెలుగు రీమేక్ తీసుకొస్తే కొత్తదనం తగ్గిపోతుందని మేకర్స్ భావించి ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో మోహన్ లాల్ కు కూడా తెలుగులో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. గతంలో ఆయన నటించిన అనేక సినిమాలు తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా నటన పరంగా మోహన్ లాల్ కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. అందుకే దృశ్యం 3 డబ్బింగ్ వెర్షన్ ను తెలుగులో విడుదల చేయాలని ఫిక్స్ అయ్యారట. అయితే తెలుగు ఆడియన్స్ దృశ్యం 3ని వెంకటేష్ లేకుండానే అదే రేంజ్ లో ఆదరిస్తారా లేదా అన్నది ఇప్పుడు క్వశ్చన్ మార్క్ గా మారింది. ఎందుకంటే మొదటి రెండు భాగాల్లో వెంకీ కుటుంబానికి ప్రేక్షకులు బాగా కనెక్ట్ అయ్యారు. ఇప్పుడు అదే కథను మోహన్ లాల్ తో డబ్బింగ్ రూపంలోచూడటానికి ప్రేక్షకులు ఎంతవరకు ఆసక్తి చూపిస్తారో చూడాలి. అయితే కంటెంట్ స్ట్రాంగ్ ఉంటే భాష, హీరో అనే తేడాలు పెద్దగా ప్రభావంచూపవన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. మరి మే 21న విడుదలయ్యే దృశ్యం 3 తెలుగు ప్రేక్షకుల నుంచి ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో అంతా వేచి చూడాలి.

## భోగి నుంచి మందారం.. ఏదో మ్యాజిక్ ఉందిగా..

శర్వానంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో రూపొందుతున్న భారీ యాక్షన్ డ్రామా ‘భోగి’ పోస్టర్స్ తోనే క్యూరియసిటీని క్రియేట్ చేస్తోంది. శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన లుక్ ఇప్పటికే సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేసింది. పక్కా రా అండ్ రస్టిక్ విజువల్స్ తో ఈ సినిమా పీరియాడిక్ యాక్షన్ జోనర్ లో కొత్త బెంచ్ మార్క్ సెట్ చేసేలా కనిపిస్తోంది. లేటెస్ట్ గా ఈ ప్రాజెక్ట్ నుంచి మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ వచ్చింది. సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న డింపుల్ హయతి కి సంబంధించిన ‘మందారం’ లుక్ ని మేకర్స్ విడుదల చేశారు. అసలు విషయం ఏంటంటే, ఈ పోస్టర్ లో డింపుల్ హయతి మునుపెన్నడూ చూడని విధంగా కనిపిస్తున్నారు. ఎర్రటి చీర కట్టుకుని, పాత కాలపు నగలు ధరించి, చేతిలో తాటాకు విసనకర్రతో కూర్చున్న ఆమె అవతార్ 1960ల నాటి వాతావరణాన్ని పక్కాగా హైలెట్ చేస్తోంది. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, ఇందులో నటనకు ఆస్కారం ఉన్న ‘మందారం’ అనే పవర్ ఫుల్ రోల్ ఆమె చేస్తున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. “ప్రపంచం కోరుకున్న అందం.. కానీ ఎవరూ అర్థం చేసుకోలేని మనసు” అంటూ ఈ పాత్రకు ఇచ్చిన డిస్క్రిప్షన్ క్యూరియాసిటీని పెంచుతోంది. దర్శకుడు సంపత్ నంది ఈ సినిమా కోసం ప్రతి పాత్రను చాలా ఇంటెన్సివ్ గా డిజైన్ చేశారు. మందారం పాత్రకు సంబంధించి ఆయన సోషల్ మీడియాలో పెట్టిన డైలాగ్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. “నా బోలిలిలిలో ప్రపంచం చల్ తీ.. మందారం ఈడ..” అంటూ చాలా రా గా ఉన్న ఒక లైన్ ని ఆయన షేర్ చేశారు. దీన్ని బట్టి సినిమాలో మాటలు ఎంత పవర్ ఫుల్ గా, ఎంత లోకల్ నెటివిటీతో ఉండబోతున్నాయో ఊహించవచ్చు. డింపుల్ హయతి లుక్ లోని కళ్లలో ఉన్న ధైర్యం చూస్తుంటే శర్వానంద్ తో




పోటీ పడే రేంజ్ లో ఆమె క్యారెక్టర్ ఉండబోతోందని తెలుస్తోంది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కె.కె. రాధామోహన్ అత్యంత భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే 20 ఎకరాల్లో వేసిన భారీ సెట్ లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. భీమ్స్ సిసిరోలియో ఈ యాక్షన్ డ్రామాకు సంగీతం అందిస్తున్నారు. ఆగస్టు 28న సినిమాను విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే స్పష్టం చేశారు. కేవలం ఫైట్లు, పొలిటికల్ డ్రామా మాత్రమే కాకుండా, బలమైన ఎమోషన్స్ చుట్టూ ఈ కథ తిరుగుతుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ‘భోగి’ సినిమా నుంచి వస్తున్న ఒక్కో అప్ డేట్ సినిమా రేంజ్ ను పెంచుకుంటూ వెళ్తున్నాయి. శర్వానంద్ మేకోవర్ ఒక ఎత్తైతే, ఇప్పుడు డింపుల్ హయతి ‘మందారం’ లుక్ మరో ఎత్తు. అనుపమ పరమేశ్వరన్ పాత్రకు సంబంధించిన లుక్ కూడా ఇదివరకే రిలీజ్ చేశారు. ఇక మిగతా పాత్రలు ఎలా ఉంటాయనే ఆసక్తి కూడా ఇప్పుడు అభిమానుల్లో మొదలైంది. మరి ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

## సైలెంట్‌గా వచ్చి సెన్సేషన్ - మానస శర్మ గ్లోబల్ సక్సెస్ స్టోరీ



థియేటర్లలో చిన్న సినిమాగా వచ్చి పెద్ద విజయాన్ని అందుకున్న ‘రాకాస’ ఇప్పుడు గ్లోబల్ వేదికపై సత్తా చాటుతోంది. నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ టాప్ 10 చార్ట్స్‌లో చోటు సంపాదించుకుని తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెబుతోంది. ఒక మహిళా దర్శకురాలిగా మానస శర్మ తీసిన ఈ ఫాంటసీ కామెడీ చిత్రం, అంతర్జాతీయ ఆడియన్స్‌ను సైతం మెప్పించడం విశేషం. కేవలం మన దగ్గరే కాదు, గ్లోబల్ లెవల్‌లో ఈ సినిమా ఇప్పుడు ఒక సెన్సేషన్..ఆ విశేషాలు చూద్దాం.. నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ చార్ట్‌లో టాప్ 7: ‘రాకాస’ మూవీ ఓటీటీలో స్ట్రీమ్ అవ్వడమే కాదు, వ్యూస్ పరంగా రికార్డులు సృష్టిస్తోంది. నెట్‌ఫ్లిక్స్ ప్రకారం, ఏప్రిల్ 27 నుండి మే 3 వరకు 1.2 మిలియన్ వ్యూస్‌తో గ్లోబల్ చార్ట్‌లో 7వ స్థానంలో నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా వీక్షించిన చిత్రాల జాబితాలో మన తెలుగు సినిమా నిలవడం నిజంగా గర్వకారణం. మహిళా దర్శకురాలి ‘సైలెంట్ విక్టరీ’: సాధారణంగా చిత్ర పరిశ్రమలో మాస్ సినిమాలు తీసే దర్శకులకే ఎక్కువ పేరు వస్తుంటుంది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma